**రిపోర్టర్లు కావలెను**

జనం కోసం నిరంతరం అక్షర సమరం చేసేందుకు దూసుకు వస్తున్న 'జర్నలిస్ట్ ఫైల్' దినపత్రికకు ఏపీలో జిల్లా ప్రతినిధులుగా పనిచేయుటకు విలేకరులు కావలెను. తెలుగులో స్పష్టంగా మాట్లాడటం, ఆసక్తి, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. కొత్త వారికి అవకాశం ఉంటుంది.

సంప్రదించాల్సిన సెల్ నెం :
9502535152, 7416812467

శుక్రవారం 12.07.2024

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 32 సంచిక -154 www.journalistfile.com పేజీలు 4 వెల : రూ.5.00

## గ్రామీణ రహదారులకు మహర్దశ



- రూ.4,976 కోట్లు నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక
- 250 మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికీ రహదారి అనుసంధానం
- మ్యాచింగ్ గ్రాంటు 10 శాతానికి తగ్గించేలా కేంద్రంతో మాట్లాడుతాం
- ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగంతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** గ్రామాలకు రహదారుల అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తేనే ప్రగతి సాధ్యమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. రూ. 4,976 కోట్లు నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రతిపాదనలకు చురుగ్గా కార్యరూపం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణం వల్ల పేదరిక నిర్మూలనతోపాటు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయనే విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు మరింత కోరదామని చెప్పారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు (ఎ.ఐ.ఐ.బి.) అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఎ.ఐ.ఐ.బి అధికారులు ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్డు ప్రాజెక్టు గురించి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. 250కి మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రహదారుల అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో మొదలైన ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యతతో కూడిన రహదారుల నిర్మాణం సాధ్యపడుతుందని చెప్పారు. నెలకు రూ. 200 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడితే ఈ ప్రాజెక్టులో అద్భుతమైన పురోగతి ఉంటుందని తెలిపారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 75 కోట్ల మ్యాచింగ్ గ్రాంటు సమకూరిస్తే బ్యాంకు రూ. 125 కోట్ల రుణం మంజూరు చేస్తుందన్నారు.

**గత ప్రభుత్వ హయాంలో బిల్లుల చెల్లింపులో జాప్యం** ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "గత ప్రభుత్వం హయాంలో బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ ప్రక్రియ కుంటుబడింది. ఆ సమస్యను పరిష్కరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు

2 లో

## అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా

- స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతా
- వాజపేయి ప్రభుత్వంలో నేను స్టీల్ ప్లాంట్ కాపాడాను. మళ్ళీ నేను స్టీల్ ప్లాంట్ కాపాడుతా
- వైద్య పరికరాల తయారీలో గ్లోబల్ హబ్ గా 'మెడ్ టెక్ జోన్' ను తయారు చేస్తాం
- ఎయిర్‌పోర్టు ప్రారంభమైతే ఎకనామిక్ హబ్‌గా భోగాపురం
- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు 2026 నాటికి పూర్తి చేస్తాం
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేసి, రైతులకు న్యాయం చేయడం మా బాధ్యత



**అనకాపల్లి / విశాఖపట్నం ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో కళ్ళు తిరిగే మెజార్టీని ప్రజలు తమకు అందించారని.. అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నేడు అనకాపల్లికి వెళ్లిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికే మూడు శ్వేత పత్రాలు విడుదల చేశామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా రెండు లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వచ్చన్నారు. ఐదేళ్ళ క్రితం ఎలా ఉందో పోలవరం ఎడమ కాలువ ఇప్పుడు కూడా అలాగే ఉందన్నారు. పోలవరం ఈ రాష్ట్రానికి ఒక వరమని.. దయా ఫ్రమ్ వాల్‌ను గోదావరిలో కలిపేశారన్నారు. పోలవరం ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేసుకుంటే ప్రతి ఎకరానికి నీళు ఇవ్వవచ్చని చంద్రబాబు తెలిపారు.

**స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతా :** విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. మళ్ళీ విశాఖ స్టీల్ ప్లాంట్ మీద విషం కక్కుతున్నారని మండిపడ్డారు. గురువారం

2 లో

## స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.250 కోట్లు విడుదల

- సీఎం ఎన్నికల వాగ్దానంలో భాగంగా నిధులు విడుదల
- రాష్ట్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పయ్యావుల కేశవ్



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రంలోని వివిధ స్థానిక సంస్థలకు మొదటి విడతగా 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ. 250 కోట్లను విడుదల చేస్తూ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తన మొదటి సంతకం చేశారు. ఈమేరకు గురువారం రాష్ట్ర సచివాలయం రెండవ భవనంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య పూజా కార్యక్రమాల అనంతరం మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ స్థానిక సంస్థలకు మొదటి విడతగా 15 ఆర్థిక సంఘం నిధులు రూ. 250 కోట్లను విడుదల చేస్తూ దస్త్రంపై తొలి సంతకం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వివిధ

2 లో

## ప్రజా నేతకు పోటెత్తిన మెసేజ్‌లు.. వాట్సాప్ బ్లాక్

- సమస్యలను నివేదించేందుకు... పర్సనల్ మెయిల్ ఐడీని ప్రకటించిన మంత్రి లోకేష్



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ వాట్సాప్ గురువారం రోజున బ్లాక్ అయ్యింది. ఈ విషయాన్ని స్వయంగా లోకేష్ తెలియజేశారు. సమస్యల గురించి ప్రజలు తన పర్సనల్ మెయిల్‌కు పంపాలని కోరారు. ఆ మెయిల్ తానే చూసి పరిష్కరిస్తానని ప్రకటించారు. మంత్రి నారా లోకేశ్ వాట్సాప్ పనిచేయక పోవడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆందోళనకు గురయ్యాయి. ఏం జరిగిందని టెన్షన్ పడ్డారు. వాట్సాప్ బ్లాక్ అయ్యిందని స్వయంగా లోకేష్ ప్రకటన చేయడంతో ఊపిరి పీల్చుకున్నారు.

**ఏం జరిగిందంటే..?**

ఎన్నికల ప్రచార సమయంలో నారా లోకేశ్ జనాలతో కలిసి పోయారు. వచ్చేది తమ ప్రభుత్వమే.. ఏ సమస్య గురించి అయినా సరే ఫిర్యాదు చేయాలని కోరారు. తనను కలిసిన ముఖ్యమైన వారికి నెంబర్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడటం, లోకేశ్ మంత్రి పదవి చేపట్టిన సంగతి తెలిసిందే. వివిధ సమస్యలు పరిష్కరించాలని మంత్రి లోకేశ్‌కు వాట్సాప్‌లో మెసేజ్ వస్తున్నాయి. వేలాది మంది తమ సమస్యలు పరిష్కరించాలని ఒకేసారి వాట్సాప్ చేశారు. దీంతో టెక్నికల్ ప్రాబ్లమ్ వచ్చింది. లోకేశ్‌కు భారీగా మెసేజ్ రావడంతో వాట్సాప్‌ను మెటా బ్లాక్ చేసింది.

**ఇప్పుడెలా..!!**

సాయం కోసం వచ్చే వారికి తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని నారా లోకేష్ స్పష్టం చేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రతిరోజు ప్రజలను కలుస్తున్నారు. సమస్యలు తెలుసుకునేందుకు ఉండవల్లి నివాసంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. వాట్సాప్ బ్లాక్ కావడంతో సమస్యల గురించి తన పర్సనల్ మెయిల్ hello.lokesh@ap.gov.inకు పంపాలని సూచించారు. ఆ మెయిల్ తానే స్వయంగా చూస్తానని వివరించారు. పాదయాత్రలో యువతకు దగ్గర అయిన హలో లోకేశ్ కార్యక్రమం

2 లో

## ప్రజావసరాలకు తగ్గట్టుగా విద్యుత్ ఉత్పత్తిని పెంచండి

- ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పోరేషన్ పై మంత్రి గొట్టిపాటి సమీక్ష



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పోరేషన్ పై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష నిర్వహించారు. గురువారం సచివాలయంలోని తన చాంబర్ లో అధికారులతో సమావేశం అయ్యారు. ప్రస్తుతం సోలార్ పవర్ కార్పోరేషన్ కు సంబంధించిన స్థితిగతులపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోలార్ పార్కులను ఏర్పాటు చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. ఈ విధంగా రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబు నాయుడు దని వివరించారు. ప్రజావసరాలకు తగ్గట్టుగా విద్యుత్ ఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ ఛీఫ్ సెక్రెటరీ కే. విజయానంద్, ఏపీ సోలార్ పవర్ కార్పోరేషన్ ఎండీ ఎం. కమలాకర్ బాబు, ఎనర్జీ డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రెటరీ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో పోలీసుల వేధింపులకు గురైన కుటుంబాన్ని ఆదుకుంటాం

- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** అనంతపురం లో పోలీసుల వేధింపులకు గురై ఆత్మహత్య కు పాల్పడిన అబ్దుల్లా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ ఘటనకు కారుకులైన దోషులను శిక్షించి ఆ కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు.

రాష్ట్ర మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ నేతృత్వంలో ఆత్మహత్య కు పాల్పడిన అబ్దుల్లా భార్య నదీమ, కొడుకు మొహమ్మద్ అయాన్ (7 సం॥లు), కూతురు సమీన (12 సం॥లు) గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసి తమకు న్యాయం చేయాలని కోరిన నేపథ్యంలో పై విధంగా మంత్రి స్పందించారు.

మృతుడి భార్య నసీమా తమ కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని మంత్రికి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఈ అంశంపై స్పందించి దోషులను శిక్షించి, తమ కుటుంబ జీవనోపాధికి ఉద్యోగాన్ని, పిల్లలు చదువుకు తోడ్పాటును అందజేయాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా మంత్రి స్పందిస్తూ మైనార్టీ ప్రభుత్వ సంస్థలో తాత్కాలిక ఉపాధిని కల్పిస్తామని హామీ ఇచ్చారు

## పారిశుధ్యం విషయంలో అప్రమత్తత తప్పనిసరి : మంత్రి నారాయణ



**పల్నాడు, పిడుగురాళ్ల (జర్నలిస్ట్ ఫైల్ ):** పారిశుధ్యం విషయంలో అప్రమత్తంగా ఉండి డయేరియా రాకుండా అరికట్టాలని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అధికారులకు సూచించారు. పిడుగురాళ్లలో డయేరియా కేసులపై ఆయన గురువారం సమీక్ష నిర్వహించారు. డయేరియాకు కారణాలు, నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై మున్సిపల్, వైద్యారోగ్య శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి పైప్ లైన్ల లీకేజిలను అరికట్టినట్లు చెప్పిన కమిషనర్.. పట్టణంలోని బోర్లను మూసేసి ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. డయేరియా కేసులు పెరగకుండా శానిటేషన్, బ్లీచింగ్, మురుగు కాలువల్లో స్ప్రే చేయడం, ఫాగింగ్ చేస్తున్నట్లు కమిషనర్ మంత్రి నారాయణకు వివరించారు. పట్టణంలో డయేరియాను అదుపులోకి తెచ్చేలా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా వైద్యారోగ్య అధికారి రవి తెలిపారు. సున్నా కేసులు తీసుకొచ్చే వరకూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డిఎమ్‌హెచ్ఒ చెప్పారు. డయేరియా నివారణకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని మున్సిపల్, వైద్యారోగ్య అధికారులకు మంత్రి నారాయణ ఆదేశాలు జారీ చేశారు. కేసులు తగ్గిన తర్వాత కూడా మరికొన్ని రోజులు స్పెషల్ డ్రైవ్ కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. పిడుగురాళ్ల లో పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు వివరించాలని ఆదేశించారు.

## అధికారులు ... ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

- సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమీక్ష సమావేశం
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై అధికారులతో చర్చించిన మంత్రి



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజలకు జవాబు దారీగా ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం నాడు వెలగపూడిలోని సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ

2 లో

## పేదలకు పండగ సామాన్యుడికి అందుబాటులో నిత్యావసర సరుకులు ధరలు

- రైతు బజార్లలో రాయితీ బియ్యం, కంది పప్పు విక్రయాలు
- పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 284 అవుట్ లెట్లు
- కిలో కందిపప్పు రూ. 160... సోనా మసూరి బియ్యం రూ.49
- విజయవాడ ఏపీఐఐసీ కాలనీ రైతు బజార్ లో స్టాల్ ను ప్రారంభించిన రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

2లో



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్ ):** బహిరంగ మార్కెట్లో చుక్కలు తాకుతున్న నిత్యావసర సరుకుల ధరలను సామాన్యుడికి అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నేటి నుంచి రాయితీపై బియ్యం, కంది పప్పు విక్రయిస్తున్నామని అన్నారు. ఒకరికి 5 కిలోల బియ్యం, కిలో కంది పప్పు ఇస్తున్నామని, కనీస స్థాయిలో నిల్వలు అందుబాటులో ఉంచి ప్రజల డిమాండ్ ఆధారంగా పెంచుతామన్నారు. గురువారం విజయవాడ ఏపీఐఐసీ కాలనీలోని రైతు బజార్ లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో బియ్యం, కంది పప్పు అమ్మకాల కౌంటర్ ను స్థానిక ప్రజా ప్రతినిధులు, పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "పేదలకు ఇది పండగ రోజు. సామాన్యుడికి నిత్యావసర సరుకుల ధరలు అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు 284 స్టాల్స్ ఏర్పాటు చేశాం. కందిపప్పు బహిరంగ మార్కెట్ లో దాదాపు కిలో రూ. 181 అమ్ముతున్నారు. బియ్యం ధరలు ఆకాశాన్ని అంటున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ అవుట్ లెట్లు ప్రారంభించాం. మా అవుట్ లెట్లులో కిలో దేశవాళి కందిపప్పు రూ. 160కే అందిస్తున్నాం. అలాగే సోనామసూరి (స్టీమ్డ్) కిలో రూ. 49 , సాధారణ రకం రూ. 48 విక్రయిస్తున్నాం. ప్రతి రోజు 125 క్వింటాల కందిపప్పు అందుబాటులో ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రజల డిమాండ్ ఆధారంగా పెంచుతాం. రాబోయే రోజుల్లో కందిపప్పు, బియ్యంతో పాటు మిల్లెట్స్, పంచదార, రాగి పిండి

## పేదలకు పండగ సామాన్యుడికి అందుబాటులో నిత్యావసర సరుకులు ధరలు

(మొదటి పేజీ తరువాయి)

తక్కువ ధరకే అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. రైతు, వినియోగదారుడికి మేలు జరగాలన్నదే మా ఆకాంక్ష. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

రూ.1000 కోట్లు విడుదల చేశాం : రైతుల సమస్యలు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై గత ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా అనేక పర్యటనలు చేశాం. వరుస ప్రకృతి విపత్తుల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర రాక తీవ్ర మనోవేదన అనుభవించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి కూడా గత ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించేది కాదు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, సేకరించిన ధాన్యానికి సకాలంలో డబ్బులు చెల్లించాలని గతంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు కాకినాడలో దీక్ష కూడా చేశారు. అయినా నాటి ప్రభుత్వంలో చలనం రాలేదు. కనీసం రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి డబ్బులు చెల్లించకుండా రూ. 1650 కోట్లు బకాయిలు పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా... ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చొరవతో రూ. 1000 కోట్లు రైతులకు బకాయిలు చెల్లించాం. మరో రూ. 650 కోట్లు త్వరలోనే చెల్లిస్తాం.

**అయిదుగురు ఐపీఎస్ అధికారుల పాత్ర**

రాజకీయాల ముసుగులో కొంతమంది పెద్దలు పేదల బియ్యాన్ని కొల్లగొట్టి కోట్లకు పడగలెత్తారు. మా ప్రభుత్వంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా దాడులు చేస్తూ నియంత్రిస్తున్నాం. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక్క కాకినాడలోనే 43,249 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశాం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో దాడులు జరుగుతున్నాయి. ఈ మాఫియా వెనక చాలా మంది పెద్దల హస్తం ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా ఐదుగురు ఐపీఎస్ అధికారుల హస్తం ఉందని అధికారులు గుర్తించారు. దీనిపై సమగ్ర విచారణ జరుగుతోంది. దోషులుగా తేలితే ఎంతటి వారిపైన అయినా కఠిన చర్యలు తీసుకుంటామని" తెలిపారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే శ్రీ గద్దె రామ్మోహన రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ శ్రీ సిద్ధార్థ జైన్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీ శ్రీ వీర పాండియన్, జిల్లా కలెక్టర్ శ్రీమతి సృజన తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ... ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, ఉద్యోగాల నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై మంత్రి అధికారులతో చర్చించారు.

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై సాధ్య సాధ్యానాలు పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచించారు.

అధికారులు బాధ్యతతో పనిచేయాలి, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిష్కరించాలని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు ఏ స్థాయిలో ఉందో తెలుసుకునేలా వారికి సమాచారం అందేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని మంత్రి అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి కె హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.250 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పంచాయితీలకు మొదటి విడతగా 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్,కార్యదర్శులు డా.కెవివి. సత్యనారాయణ,జానకి, వినయ్ చంద్,చీఫ్ కమీషనర్ స్టేట్ ట్యాక్సెస్ గిరిజా శంకర్ ఆర్థిక శాఖ స్పెషల్ సెక్రటరి కె.ఆదినారాయణ,డైరెక్టర్ ట్రెజరీస్ మోహన్ రావు,ఎపి జిఎల్ఐ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు మంత్రి వర్యులకు పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు సంబంధిత శాఖల అధికారులు,ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ నేత వల్లభనేని వంశీపై కేసు నమోదు.. అరెస్టు తప్పదా!



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని నిందితుడిగా చేర్చారు. ఏ-71 నిందితుడిగా పేర్కొంటూ ఆయనపై కేసు నమోదుచేశారు. ఆయన్ను అరెస్టు చేసేందుకు పోలీసులు సర్వం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీన గన్నవరం టీడీపీ కార్యాలయంపై అప్పటి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులు, పలువురు వైసీపీ నాయకులు దాడి చేశారు. కార్యాలయంలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేయడంతో పాటు టీడీపీ నేతలపై దాడికి దిగారు. వల్లభనేని వంశీ ప్రోద్భలంతోనే ఇదంతా జరిగిందని టీడీపీ నేతలు ఆరోపించారు. అయితే వైసీపీ కార్యాలయంపై దాడికి దిగారని అప్పట్లో టీడీపీ నేతలపైనే కేసులు పెట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో.. ఆ విధ్వంసానికి సంబంధించి టీడీపీ కార్యాలయం ఆపరేటర్ ముదునూరి సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు ఐపీసీ 143, 147, 148. 435, 506 రెడ్‌విత్, 3(1) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలుపెట్టారు. సీసీ కెమెరాలు, వీడియోలను పరిశీలించడం ద్వారా దాడికి పాల్పడిన వారిని గుర్తించారు. మొత్తంగా 71 మంది టీడీపీ కార్యాలయంపై దాడికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. వీరిలో 15 మంది బుధవారం అరెస్టు చేసి గన్నవరం అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరిచారు. మిగిలిన వారికోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

## ప్రభుత్వ పథకాలను సకాలంలో అందేలా చూస్తాం



**రాజమండ్రి ( జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రభుత్వ పథకాలపై మంత్రి కందుల దుర్గేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సకాలంలో చేరువచేయాలని నిర్ణయించామని తెలిపారు. రాజమండ్రి కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు(గురువారం) ఆరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు, ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... అధికారులు, జిల్లా అధికారులు కలిసి సమన్వయంగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అతి తక్కువ సమయంలోనే అమలు చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

**గోదావరి పుష్కరాలపై చర్చించాం: కలెక్టర్ ప్రశాంతి**

అధికారులు,ప్రజాప్రతినిధులు కలిసి పనిచేసేందుకు పరిచయ కార్యక్రమం ఏర్పాటుచేశామని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. నియోజకవర్గాల పరిధిలో సమస్యలను ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. టీం ఈస్ట్ గోదావరిగా గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు.

## పారదర్శక సేవలు అందించడంతో పాటు సహకార వృద్ధే లక్ష్యం

- **రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రవ్యాప్తంగా సహకార వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో సహకార సమాచారం పుస్తకాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు.

సహకార వ్యవస్థను ప్రక్షాళన చేసి పారదర్శకంగా సహకార సేవలు రైతులకు చేరువ చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ ఆధ్వర్యంలో సహకార సమాచారం మాస పత్రిక ప్రారంభం అవడం మంచి పరిణామం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ వారిచే నిర్వహించబడుతున్న వివిధ సహకార శిక్షణా కార్యక్రమాల గురించి సభ్యులు మంత్రికి వివరించారు. ప్రతి నెలా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలన్నిటికీ మరియు ప్రజాప్రతినిధులకు సహకార బ్యాంకులకు సహకార సమాచారం పుస్తకాన్ని పంపిణీ చేయనున్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు.

ఈ పత్రికలో సహకార సంఘముల విజయ గాథలు, సహకార సంఘములలో ఇటీవల పరిణామాలు గవర్నమెంట్ చేయబడిన జీవోలు ప్రచురించుట జరుగునని తెలియజేశారు.

రాష్ట్ర సహకార యూనియన్ చే నిర్వహించ బడుచున్న ఆరుమాసముల డిప్లమో ఇన్ కోఆపరేటివ్ మేనేజ్మెంట్ రాష్ట్రంలోని నాలుగు సహకార శిక్షణా కేంద్రంలో నిర్వహించ బడుతున్నదని తెలిపినారు. యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదిమూలం వెంకటేశ్వరరావు, సెక్రటరీ సి హెచ్ వి రామారావు ట్రెజరర్ సోమేశ్వరరావు,వైస్ ప్రెసిడెంట్ ఎం రామ్మోహన్రావు, రామదాసు శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## కిడ్నీ రాకెట్ వివాదంలో మధుబాబే అసలు సూత్రధారి

- **మధ్యవర్తి కీలక ఆరోపణలు**






**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఏపీలో సంచలనంగా మారిన విజయవాడ కిడ్నీ రాకెట్ వివాదంపై మధ్యవర్తి వెంకట్ స్పందించాడు. కిడ్నీ అమ్మితే రూ. 30 లక్షలు ఇస్తానని చెప్పి.. రూ. 1.10 లక్షలు మాత్రమే ఇచ్చి తనను మోసం చేశారని గార్లపాటి మధుబాబు చేసిన ఆరోపణలు అవాస్తవమని తెలిపారు. కిడ్నీ రాకెట్ వ్యవహారంలో మధుబాబే అసలు నేరస్తుడు అని ఆరోపించారు. తాను సూత్రధారి అన్నట్లు ప్రచారం చేస్తున్నారని వాపోయాడు. తాను ఎలాంటి కిడ్నీ దందాలు చేయడం లేదని మధ్యవర్తి వెంకట్ స్పష్టం చేశాడు. పథకం ప్రకారమే మధుబాబు ఇదంతా చేస్తున్నాడని ఆరోపించాడు. డాక్టర్‌ను బెదిరించి డబ్బులు తీసుకోవాలని చూస్తున్నాడని తెలిపాడు. తాను ఏ తప్పు చేయలేదని.. కావాలంటే విచారణ చేసుకోవాలని సూచించాడు. తాను లీగల్ గైడ్‌లైన్స్, అఫిడవిట్ మాత్రమే చూస్తానని తెలిపారు. అవసరమైన సలహాలు ఇస్తాను.. అందుకు 20 నుంచి 30 వేలు తీసుకుంటానని తెలిపారు. తాను ఎవరినీ డోనర్స్‌గా ప్రమోట్ చేయట్లేదని వెంకట్ తెలిపారు. ఆర్థిక లావాదేవీల్లో ఎక్కడా జోక్యం చేసుకోనని చెప్పారు.. మధుబాబుకు అడ్వాన్స్‌గా లక్షా పది వేలు టెస్టుల కోసమే ఇచ్చామని తెలిపారు. ఆరేడు నెలల పాటు ఈ మొత్తం వ్యవహారం నడించిందని తెలిపారు. ఆపరేషన్‌కు ముందు రూ. 7లక్షలు ఇచ్చారని.. మొత్తంగా 8.10లక్షలు తీసుకున్నారని చెప్పారు. ధైర్యం సరిపోక తాను ఇన్నిరోజులు బయటకు రాలేదని తెలిపారు.

**మధుబాబు వాదన ఇలా..** గుంటూరుకు చెందిన గార్లపాటి మధుబాబు చిన్నపాటి వ్యాపారాలు చేసి కుటుంబాన్ని పోషించేవాడు. కరోనా తర్వాత ఆర్థికంగా చితికిపోవడంతో అప్పులు ఎక్కువయ్యాయి. కుటుంబాన్ని పోషించేందుకు ఆటో డ్రైవర్‌గా మారాడు.. కానీ గతంలో చేసిన అప్పులు మాత్రం తీర్చలేని దుస్థితిలో ఉండిపోయాడు. ఇలాంటి సమయంలోనే బాషా అనే వ్యక్తి సోషల్‌మీడియాలో మధుబాబుకు పరిచయమ య్యాడు. కిడ్నీ అమ్మి డబ్బులు సంపాదించు కోవచ్చని సలహా ఇచ్చాడు. తాను కూడా గతంలో అలాగే ఓ కిడ్నీ అమ్మేసుకున్నానని నమ్మ బలికాడు. దీంతో మధుబాబు కూడా కిడ్నీ అమ్మేందుకు సిద్ధమయ్యాడు. ఇదే విషయం బాషాకు చెప్పడంతో అతను వెంకట్ అనే మరో వ్యక్తిని పరిచయం చేశాడు.

వెంకట్ ద్వారా కిడ్నీ అమ్ముకుంటే రూ. 30 లక్షలు ఇస్తాడని బాషా నమ్మబలికాడు. దీంతో వెంకట్ అడిగిన వివరాలన్నీ మధుబాబు చెప్పాడు. కొద్ది నెలల పాటు నెలవారీ ఖర్చులు కూడా వెంకట్ ఇచ్చాడు. ఈ క్రమంలో గత నెల 15వ తేదీన విజయవాడలోని విజయ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తీసుకెళ్లి మధుబాబుకు ఆపరేషన్ చేయించి కిడ్నీ తీసుకున్నాడు. దాన్ని వేరే వ్యక్తికి సెట్ చేశారు. ఆపరేషన్ తర్వాత మధు బాబుకు ఒప్పందం ప్రకారం రూ. 30 లక్షలు ఇవ్వాల్సి ఉండగా.. కేవలం 1.10 లక్షలు మాత్రమే ఇచ్చారు. అదేంటి మిగిలిన డబ్బులు ఇవ్వాలని మధుబాబు అడగ్గా.. వెంకట్ తన నిజస్వరూపం బయటపెట్టాడు. పేషెంట్ స్నేహితుడిలా కిడ్నీ దానం చేసినట్లు సంతకం చేశావు.. నీకు డబ్బులు ఎందుకివ్వాలని మధుబాబును ఎదురు ప్రశ్నించాడు. నీకు మిగిలిన డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదంటూ బెదిరించాడు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. డాక్టర్ శరత్‌బాబు, మధ్యవర్తులపై గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదుచేశాడు. ఈ ఘటన కాస్త సంచలనంగా మారడంతో హోం మంత్రి స్పందించారు

## వైసీపీ నాయకులు వీరప్పన్ వారసులు..

- **శ్రీవారి ఆస్తులకు పంగనామాలు పెట్టిన నయవంచకులు పోయారు**
- **ఇప్పుడు స్వామివారికి నిత్యం సేవ చేసే రాజ్యం వచ్చింది**
- **కేంద్రమంత్రి బండి సంజయ్**



**తిరుమల ( జర్నలిస్ట్ ఫైల్ ) :** గత పాలకులు స్వామివారి ఆస్తులకు పంగనామాలు పెట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యల చేశారు. గురువారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నిరుద్యోగులకు టీటీడీ పునరావాస కేంద్రంగా మారిందని ఆరోపించారు. శ్రీవారి ఆస్తులకు పంగనామాలు పెట్టిన నయవంచకులు పోయారని ఇప్పుడు స్వామివారికి నిత్యం సేవ చేసే రాజ్యం వచ్చిందని బండి సంజయ్ అన్నారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ పాలకులు వీరప్పన్ వారసులు అని ఆరోపించారు. ఎర్రచందనం పేరుతో జాతీయ సంపదను దోచుకున్నారని. ఆ డబ్బుతో రాజకీ యాలను శాసించే స్థాయికి చేరుకున్నారని అన్నారు. ఎర్రచందనం దొంగల ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గత అరాచక ప్రభుత్వంలో స్వామివారి నిధులను పక్కదారి పట్టించి తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని ఆరోపించారు. శేషాచలం కొండల్లో ఎర్రచం దనం దోపిడీపై నివేదిక కోరాతమని తెలిపారు. దాని ఆధారంగా జాతీయ సంపదను దోచుకున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు

## అనకాపల్లి బాలిక హత్య కేసు నిందితుడు ఆత్మహత్య.. డీకంపోజ్ స్థితిలో మృతదేహం



**అనకాపల్లి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మైనర్ బాలిక హత్య కేసులో నిందితుడు సురేశ్ ఆత్మహత్య చేసుకున్నాడు. రాంబిల్లి మండలం కొప్పుగుండుపాలెం గ్రామ శివారులోని గడ్డి తోటలో గ్రామస్తులకు ఓ మృతదేహం కనిపించింది. డీకంపోజింగ్ దశలో కనిపించిన ఆ మృతదేహంపై బ్లాక్ కలర్ టీషర్ట్, ట్రాక్ ప్యాంట్ ఉన్నాయి. నిందితుడు సురేశ్ పారిపోయినప్పుడు అదే డ్రెస్‌లో ఉండటంతో.. ఆ మృతదేహం అతనిదేనని అనుమానించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించారు. విషం తాగి సురేశ్ ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఘటనాస్థలిలో ఆధారాలు కనిపించాయి.

అనకాపల్లి జిల్లా కొప్పుగుండుపాలెంలో మైనర్ బాలిక హత్య ఇటీవల ఏపీలో సంచలనం సృష్టించింది. తనను జైలుకు పంపించారని పగ పెంచుకుని ఇంట్లోకి చొరబడి బాలిక గొంతు కోసిన ఘటనను ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. బాలికను చంపి పారిపోయిన నిందితుడిని పట్టుకునేందుకు జిల్లా పోలీసులు పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. 20కి పైగా బృందాలతో బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, సినిమా హాళ్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో పోలీసులు మఫ్టీలో ఉండి మరీ నిందితుడి కోసం వెతికారు. ఈ క్రమంలోనే నిందితుడి ఆచూకీ చెబితే 50 వేల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. కాగా, మైనర్ బాలికను హత్య చేసిన అనంతరం నిందితుడు ఆత్మహత్య చేసుకుని ఉంటాడని మొదట్నుంచి పోలీసులు అనుమానించారు. హత్య జరిగిన స్థలంలో నిందితుడు రాసిన లేఖ ఆధారంగా పోలీసులు సందేహం వ్యక్తం చేశారు. చివరకు ఊహించినట్టుగానే నిందితుడు సురేశ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో నిందితుడు సురేశ్ తన అమ్మమ్మగారి ఊరైన కొప్పుగొండుపాలెంలోనే ఎక్కువగా పెరిగాడు. ఐటీఐ పూర్తి చేసి.. చాలా రోజులు ఖాళీగా ఉన్నాడు. ఆ సమయంలోనే చెడు అలవాట్లకు బానిసైనట్లు తెలుస్తోంది. కొంతకాలం డ్రైవర్‌గా పనిచేసి మానేశాడు. ఫార్మాసిటీలోని ఓ పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికుడిగా కూడా పనిచేశాడు. ఈ క్రమంలోనే కొప్పుగొండుపాలెం గ్రామానికి చెందిన బాలిక దర్శినిపై సురేశ్ కన్నేశాడు. ఆమెను ప్రేమ పేరుతో వేధించాడు. పెళ్లి చేసుకుంటానని వెంటపడేవాడు. దీంతో బాలిక తన తల్లిదండ్రుల సాయంలో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సురేశ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి జైలుకు పంపించారు. రెండు నెలల క్రితం బెయిల్‌పై వచ్చిన సురేశ్.. బాలికను హత్య చేశాడు.

## ప్రజా నేతకు పోటెత్తిన మెసేజ్‌లు.. వాట్సాప్ బ్లాక్

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో మెయిల్ ఐడీ క్రియేట్ చేశారు.

**మెయిల్ చేయండి..**

పేరు, ఊరు, మొబైల్ నంబర్, మెయిల్ ఐడి, సమస్య-సహాయంకు సంబంధించిన పూర్తి వివరాలు వినతులలో పొందుపరచాలని సూచించారు. వాట్సాప్ తరచూ బ్లాక్ కావడంతో ప్రజలు పంపే మెసేజ్‌లు చూసే అవకాశం ఉండటం లేదని, దయచేసి అందరూ మెయిల్ ఐడీకే వినతులు పంపించాలని మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## గ్రామీణ రహదారులకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

నాణ్యతతో కూడిన రహదారులు అందుబాటులోకి వచ్చేవి. తద్వారా గ్రామీణ అభివృద్ధి సాధ్యపడేది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారి ప్రాజెక్టు ద్వారా రహదారుల నిర్మాణం, నిర్వహణ సక్రమంగా సాగేలా చూడాల్సిన బాధ్యత మేం తీసుకుంటాం. పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం పనుల్లో పారదర్శకతను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సమీక్షించేందుకు ప్రత్యేక పోర్టల్ అభివృద్ధి చేయాలి. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు వీలుగా ఆ పోర్టల్ లో ప్రత్యేక కాలమ్ పొందుపర్చాలి. ఈ ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాల్సిన 30 శాతం మ్యాచింగ్ గ్రాంటును 10 శాతానికి తగ్గించే విధంగా అవసరమైన మార్పులు చేయాలని కేంద్రం ప్రభుత్వాన్ని కోరతామ"న్నారు. ఈ సమావేశంలో ఎ.ఐ.ఐ.బి. అధికారులు ఫర్హాద్ అహ్మద్, డా.అశోక్ కుమార్, శివరామకృష్ణ శాస్త్రి, పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజినీర్ బాలూ నాయక్, ఏపీఆర్ఆర్పీ అధికారులు సి.వి.సుబ్బారెడ్డి, పి.వి.రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### కొత్త సినిమా టికెట్ ధరల పెంపుపై లోతైన విచారణ: ఏపీ హైకోర్టు




**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా.. లేదా.. అనే విషయాన్ని తేలుస్తామని, ఈ వ్యవహారంపై లోతైన విచారణ చేస్తామని హైకోర్టు పేర్కొంది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని, ఇతర ప్రతివాదులను ఆదేశించింది. సినిమా టికెట్ ధరల విషయంలో గతంలో దాఖలైన వ్యాజ్యంతో ప్రస్తుత పిల్‌ను జత చేయాలని రిజిస్ట్రీకి స్పష్టం చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఎన్.జయసూర్యతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. కల్కి సినిమా టికెట్ల ధరలను 14 రోజులపాటు పెంచుకునేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ పి.రాకేశ్‌రెడ్డి అనే వ్యక్తి హైకోర్టులో పిల్ వేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు మరికొంత సమయం కావాలని కోరారు.

# అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా

**(మొదటి పేజీ తరువాయి)** మీడియాతో మాట్లాడుతూ... "వాజపేయి ప్రభుత్వంలో నేను స్టీల్ ప్లాంట్ కాపాడాను. మళ్ళీ నేను స్టీల్ ప్లాంట్ కాపాడతాను" అని స్పష్టం చేశారు. వైసీపీ అబద్దాలు వింటే నష్టం జరుగుతుందన్నారు. కరుడ గట్టిన దొంగలు ఈ వైసీపీ వాళ్ళు అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విశాఖను దోచుకున్నారని ఆరోపించారు. వాళ్ళని వదిలి పెట్టే ప్రసక్తి లేదన్నారు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని... ఆ గొయ్యిలు పెట్టిన వారిని ఆ గోతులో ఉంచాలంటూ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**వైద్య పరికరాల తయారీలో గ్లోబల్ హబ్ గా విశాఖ మెడ్ టెక్ జోన్**

**విశాఖపట్నం:** గ్లోబల్ హబ్ గా విశాఖపట్నం మెడిటెక్ జోన్ తయారవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీని వైద్య రంగంలో మొదటి స్థానంలో నిలపాలన్న ఉద్దేశంతోనే తమ హయాంలో మెడ్‌టెక్ జోన్ ఏర్పాటు శ్రీకారం చుట్టామన్నారు. మెడ్ జోన్ ప్రతినిధులు, సిబ్బందితో గురువారం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మెడ్ టెక్ జోన్ లో మరో రెండు కంపెనీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గతంలో వైద్య పరికాల కోసం మెడిటెక్ జోన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన వచ్చినప్పుడు ఇది అసాధ్యం అని చాలా మంది అన్నారు. కానీ ఇప్పుడు



మెడిటెక్ జోన్ సాధిస్తోన్న విజయాలను చూస్తే చాలా ఆనందంగా ఉంది. 2019లో ప్రభుత్వం మారడంతో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి, దీంతో పెట్టుబడులు పెట్టేందుకు కూడా చాలా మంది ఆసక్తి చూపలేదు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో సంస్థ ప్రతినిధులు ముందుకు నడిపించారు. యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. 1999లో నేను రెండో సారి ముఖ్యమంత్రి అయ్యాక బయోటెక్నాలజీకి శ్రీకారం చుట్టాను. బయోటెక్నాలజీ పార్క్ కి 2 వేలు ఎకరాలు కేటాయించాను. ఇప్పుడు అక్కడ 700 విభాగాల్లో 30 వేల మంది పని చేస్తున్నారు. భారత్ బయోటెక్ తయారు చేసిన వ్యాక్సిన్ తో దేశాన్ని కాపాడుకోగలిగాం. అక్కడ తయారైన వ్యాక్సిన్ ను మన ప్రధాన మంత్రి మోదీ ఇతర దేశాలకు అందించారు. 3వ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక విశాఖలో శర్మ నాయకత్వంలో మెడ్ టెక్ జోన్ ఏర్పాటుకు ముందుకొచ్చాం. కోవిడ్ సమయంలో ఇక్కడి నుండి వెంటిలేటర్లు, ఆక్సీజన్ కాన్సిట్రేటర్లు, మొబైల్ కంటెయినర్ యూనిట్, ఐ ల్యాబ్, ఆర్టీపీసీఆర్ తయారయ్యాయి. రోజుకు 100 వెంటిలేటర్లు ఇక్కడ తయారవుతున్నాయి. ఇతర మెడికల్ సామాగ్రిని అందించి కోట్లాది మంది ప్రజల ప్రాణాలు కాపాడారు. ఈ ఫలితాలను చూసి నేను చాలా సంతోషించాను. 275 ఎకరాల విస్తీర్ణంలో 140కి పైగా కంపెనీలు ఇక్కడ పని చేస్తూ 10 వేల కోట్ల టర్నోవర్ జరుగుతోంది. 6 వేల మంది ఉపాధి పొందుతున్నారు. కోవిడ్ సమయంలో 20 రాష్ట్రాల వారు ఇక్కడ తయారైన సామాగ్రినే వినియోగించినప్పటికీ ఏపీలో గత ప్రభుత్వం కొనుగోలు చేయలేదు. రానున్న రోజుల్లో భోగాపురం విమానాశ్రయం కూడా అందుబాటులోకి వస్తుంది. విశాఖపట్నం నా మనసుకు ఎంతో దగ్గరైన నగరం. ఇక్కడి ప్రజలు చాలా తెలివైన వారు, మంచి స్వభావం కలవారు. 2014లో హుద్ హుద్ తుఫాన్ సంభవించినప్పుడు సుమారు 10 రోజులు ఇక్కడే ఉండి నగరాన్ని మళ్లీ యధాస్థితికి తీసుకొచ్చిన తర్వాతే ఇక్కడి నుండి వెళ్లాను. ఆ కృతజ్ఞతగానే 2019 ఎన్నికల్లో విశాఖ పరిధిలో 4 స్థానాల్లోనూ మా పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులకు భారీ విజయాన్ని అందించారు. స్థానిక ఎంపీకి 5 లక్షలకు పైగా మెజారిటీ వచ్చింది. గాజువాకలో 95 వేలు, భీమిలిలో 94 వేల ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేలను గెలిపించారు. గెలిచిన ప్రతి అభ్యర్థీ భారీ మెజారిటీతో గెలిచారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక పోలవరం, అమరావతి సందర్శించిన తర్వాత మొదటి సారి విశాఖపట్నం వచ్చాను. మెడిటెక్ జోన్ కు అన్నివిధాలా సాయం అందించడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుండి సహకారం అందిస్తాం." అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఎయిర్‌పోర్టు ప్రారంభమైతే ఎకనామిక్ హబ్‌గా భోగాపురం**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు 2026 నాటికి పూర్తయి ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ విమానాశ్రయం వల్ల భోగాపురం ఎకనామిక్ హబ్‌గా తయారవుతుందని వెల్లడించారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా చంద్రబాబు అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన విమానాశ్రయం పనులను విహంగ వీక్షణం ద్వారా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖపట్నానికి మెట్రో కూడా రావాల్సి ఉందని, విమానాశ్రయాన్ని మెట్రోతో అనుసంధానం చేయాలని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు ఉత్తరాంధ్రకు గ్రోత్ ఇంజిన్ అవుతుందని పేర్కొ న్నారు. విమానాశ్రయం ప్రారంభించి ఉత్తరాంధ్ర రుణం తీర్చుకుంటానని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం ఉత్తరాంధ్రను మొత్తం చిన్నాభిన్నం చేసిందని, అరాచకాలు చేసిన వ్యక్తిని ప్రజా కోర్టులో శిక్షించారని, వైసీపీ పాలనలో రాష్ట్రం మొత్తం దివాలా తీసిందని, డబ్బుల్లేని పరిస్థితిని తీసుకొచ్చారని, అనకాపల్లి జిల్లా దార్లపూడిలో పోలవరం ఎడమ కాలువను చంద్రబాబు పరిశీలించారు. రైతులతో ఆయన మాట్లాడు తూ ఉత్తరాం ధ్ర సుజల స్రవంతి పూర్తి చేస్తే జిల్లా అభివృద్ధి చెందుతుం దని, రైతులకు న్యాయం చేయడం ఎన్డీయే బాధ్యతని తెలిపారు.

# తెలంగాణా వార్తలు

## యువతకు ఉద్యోగాలు రాకుండా కేటీఆర్, హరీశ్‌రావు కుట్ర : మంత్రి పొన్నం



హైదరాబాద్ ( జర్నలిస్ట్ ఫైల్ ) : యువతకు జాబ్స్ రాకుండా చేయాలని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కుట్ర చేస్తున్నారని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం గాంధీ భవన్ లో ఆయన మీడియా మాట్లాడారు. ప్రతి పక్షాల ఉచ్చులో పడొద్దని ఆయన సూచించారు. అభ్యర్థులు చదువుకోవాల్సిన సమయాన్ని వృధా చేసుకోవొద్దని కోరారు. మేధావుల అభిప్రాయం తీసుకొని త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఉంటుందన్నారు.

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో రాజకీయ ఆట కోసం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, హైదరాబాద్ ని మంత్రి కిషన్ రెడ్డి విమర్శిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రిగా ఉండి ఐదు ఏండ్లలో హైదరాబాద్ కు ఏం చేశారో, ఎన్ని నిధులు తెచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ లు మిత్ర పక్షంగా ఉండి హైదరాబాద్ ను ఆగం చేసింది వాస్తవం కాదా? అని అన్నారు. అభివృద్ధిపై తమ మంత్రి వర్గంతో చర్చకు పిలిస్తే రాలేదని తెలిపారు. హైదరాబాద్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.

## పోడు రైతులకూ సాయం : ఉపముఖ్యమంత్రి భట్టి

ఆదిలాబాద్ ( జర్నలిస్ట్ ఫైల్ ) : క్షేత్రస్థాయిలో రైతుల నుండి అభిప్రాయాలు సేకరించి పూర్తిస్థాయి మార్గదర్శకాలతో 'రైతుభరోసా' పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీ కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో రైతు భరోసా విధివిధానాల ఖరారుపై ఉమ్మడి అదిలాబాద్ జిల్లా రైతుల నుండి అభిప్రాయాలు, సలహాలను క్యాబినెట్ సబ్ కమిటీ సేకరించింది. క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దినసరి సీతక్క, శాసనసభ్యులు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో కీలకమైన రైతు భరోసా పథకాన్ని ప్రజాక్షేత్రంలో రైతుల అభిప్రాయాలకు అనుగుణంగా పకడ్బందీగా అమలు చేసి తీరుతుంది అన్నారు. అన్ని జిల్లాల్లో క్యాబినెట్ సబ్ కమిటీ పర్యటించి ప్రజా క్షేత్రం లో అభిప్రాయాలు సేకరించి ఈ అసెంబ్లీలో నివేదిక పొందుపరుస్తామని అన్నారు. పంట పెట్టుబడి సాయం కోసం అందించే రైతు భరోసా పేద బడుగు వర్గాలకు న్యాయం చేసేదిగా ఉండాలని విజ్ఞప్తులు వస్తున్నాయని అన్నారు. రైతు భరోసా సాయం పై ఇప్పటివరకు ఎలాంటి పరిమితులు ఖరారు కాలేదని, గ్రామం యూనిట్గా తీసుకోవాలని రైతులు ఎక్కువమంది సూచిస్తున్నారని పేర్కొన్నారు. పోడు రైతులకు సర్కారు సాయంపై చర్చించి నిర్ణ నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

**బడా రైతులకు వద్దు.. 10 ఎకరాల పరిమితి విధించండి..**

ప్రభుత్వం అందించే పంట పెట్టుబడి సాయం రాష్ట్ర ఆర్థిక భారం దృష్ట్యా పెద్ద రైతులకు పక్కన పెట్టి పేద, దళిత గిరిజన రైతులకు అందించాలని పలువురు రైతులు కోరారు. మెస్రం జంగు అనే గిరిజన రైతు మాట్లాడుతూ వర్షాధారంపైనే తాము పంట సాగు చేస్తున్నామని, ఖర్చులు పోను ఏమీ మిగడం లేదన్నారు. కౌలు రైతులకు కూడా సగం వంతు, మిగిలిన సగం ఆర్థిక సాయం పట్టా రైతులకు అందించాలని అన్నారు. వెనుకబడిన అదిలాబాద్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో పది ఎకరాల సాగు చేసే రైతులందరికీ తప్పకుండా రైతు భరోసా వర్తింపజేయాలని కోరారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు సర్కారు పంటల సాయం నిలుపుదల చేయాలని, రియల్ ఎస్టేట్ భూములు, సాగుకు పనికిరాని బీడు భూములకు కూడా పంటల పెట్టుబడి సాయాన్ని ఆపివేయాలని ప్రకాష్, గుణవంతు, అనే రైతులు కోరారు.

**ఫసల్ బీమా యోజన ప్రీమియం చెల్లించండి.. ఎమ్మెల్యే పాయల్ శంకర్**

రైతులకు విపత్తు సమయంలో పరిహారం అందించే ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, రైతుల ప్రీమియం డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. బడా పారిశ్రామికవేత్తలకు, మూడు పంటలు సాగు చేసే పెద్ద రైతులకు పంట పెట్టుబడి సాయం అందించకుండా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని పది ఎకరాలు సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని కోరారు.

**బడ్జెట్లో 20% నిధులు ఆదిలాబాద్ కు కేటాయించాలి.. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో 80 శాతం రైతులు వర్షాధారంపైనే పంటలు సాగు చేసి నష్టపోతున్నారని, ఈ జిల్లాకు ప్రభుత్వం స్పెషల్ ప్యాకేజీ అమలు చేయాలని అన్నారు.

బడ్జెట్లో ఎక్కువ మొత్తం నిధులు ఖమ్మం జిల్లాకు వెళు న్నాయని చలోక్తిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ముందు వరసలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకంగా బడ్జెట్లో 20% నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు.

## హైదరాబాద్ లో మౌలిక వసతులు పెరగాలి

**● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



హైదరాబాద్ ( జర్నలిస్ట్ ఫైల్ ) : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన 'ఏక్ పేడ్ మాకే నామ్' పిలుపు మేరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఇవాళ బీజేపీ నగర కార్యాలయ ఆవరణలో వారి మాతృమూర్తి పేరిట ఓ మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఈ స్ఫూర్తితో మొక్కలు నాటుతూ అమ్మను గౌరవించుకోవాలని సూచించారు. ఓవైపు అమ్మకు గౌరవం కల్పిస్తూనే మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు.

అనంతరం ఆయన బిజెపి కేంద్ర కార్యాలయంలో వాసవి బృందావన్ సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎప్పుడు ఎలాంటి సమయంలోనైనా సమస్యలు తీర్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కూడా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారని, ఆ అప్పులకు మిత్తులు కూడా కట్టలేని పరిస్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టి వేసారన్నారు. కనీస అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్ లకు ఇవ్వడానికి కూడా డబ్బుకు లేవు టెండర్లు ఇవ్వలేక పోతున్నారని వాపోయారు.

**మౌలిక వసతులపైన దృష్టి పెట్టాలి**

తెలంగాణ లో అత్యధిక శాతం ప్రజలు హైదరాబాద్ లోనే నివసిస్తున్నారు. మౌలికమైన వసతుల్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభు త్వం ఉందని, కానీ రాష్ట్ర ప్రభుత్వాలు వారి ప్రాధాన్యతల్ని మార్చుకుంటున్నాయన్నారు. డిఫెనన్స్, ఐటీ, ఫార్మా, హెల్త్, లాంటి ప్రధానమైన రంగాలకు హైదరాబాద్ హబ్ గా ఉందని అంటూ ఆయా రంగాలకు పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తున ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రజల మౌలిక వస్తువుల కల్పనకు ప్రభుత్వాలకు కృషి చేయాలని తెలిపారు. ఇంట్రెస్ట్రక్చర్ను డెవలప్ చేసినప్పుడే ప్రజల స్థితిగతులు ఆర్థిక పరిస్థితులు పెరుగుతాయని, కానీ ఈ ప్రభుత్వానికి అవేం పట్టడం లేదన్నారు విమర్శించారు.

**వికసిత్ భారత్ దిశగా మోదీ అడుగులు ..**

వికసిద్భారత్ లో భాగంగా 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ను ఆవిష్కరించాలనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందన్నారు. పేదవాడి ఇంట్లో టాయిలెట్ నుంచి చంద్రయాన్ వరకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో కూడా కేంద్రం కట్టుబటి ఉందన్నారు.. కానీ గత ప్రభుత్వం హైదరాబాద్ అంటే హైటెక్ సిటే అనే విదంగా వ్యవహరించిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి హైదరాబాద్ నగరం పై ఒక ప్రణాళికే లేదన్నారు. ప్రపంచంలోనే 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్తగా ఎదిగిన భారత్ త్వరలో మూడో స్థానానికి ఎగబాకనుంది అ దిశగా మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

## సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ తీసుకురండి..

### బండి సంజయ్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్ ( జర్నలిస్ట్ ఫైల్ ) : ఈసారి కేంద్ర బడ్జెట్‌లో సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకురావాలని కోరుతూ కేంద్రమంత్రి బండి సంజజ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పదేళ్లుగా ప్రతి బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణకు మొండిచెయ్యి చూపిందని గుర్తు చేశారు. అనేకసార్లు పవర్‌లూమ్ క్లస్టర్ కోసం పది సార్లు కేంద్రానికి లేఖలు, స్వయంగా కలిసి కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు కేటీఆర్. ఈ సారైనా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తెప్పించండి. కేంద్ర మంత్రిగా మీకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోండి. ఈసారి కేంద్ర బడ్జెట్‌లో సిరిసిల్లకు శుభవార్త అందేలా చూడాలని బండి సంజయ్‌ను కేటీఆర్ కోరారు.

సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కోరారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలోని ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున ప్రధాని మోదీని ఒప్పించి సిరిసిల్లా మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకొచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. గత పదేళ్లుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది, మీరు ఈ ప్రాంత ఎంపీగా ఐదేళ్ల క్రితం ఎన్నికయ్యారు కానీ నేతన్నలకు ప్రతిసారి నిరాశానే ఎదురైందన్నారు. గతంలో పదేళ్లుగా సిరిసిల్ల ప్రాంతానికి మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకొచ్చేందుకు తాను ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కేంద్రం నుంచి సరైన స్పందన రాలేదన్నారు. సుమారు పదిసార్లు కేంద్రంలో స్మృతి ఇరానీ, అరుణ్ జైట్లీ వంటి అనేక మంది మంత్రులను నేను స్వయంగా కలిసినా దక్కింది శూన్యం అన్నారు. బండి సంజయ్‌ను కూడా ఎన్నోసార్లు ఈ అంశంలో సహకారం అందించాలని కోరినప్పటికీ మీరు పట్టించుకోలేదన్నారు. అయితే రెండోసారి మీరు ఎంపీ కావటం, కేంద్రంలో కూడా మంత్రిగా పదవి దక్కటంతో సిరిసిల్ల నేతన్నలకు సేవ చేసేందుకు మీకిది సరైన సమయం అని గుర్తించండి అని తెలిపారు.

ఈ సారి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న ఈ బడ్జెట్‌లో సిరిసిల్ల ప్రాంతానికి మెగా పవర్ లూమ్ కస్టర్‌ను ప్రకటించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సిరిసిల్లలో మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు మొదలయ్యాయని, ఉపాధి లేక ఇక్కడి కార్మికులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న సంగతి మీరు గుర్తించండన్నారు. గత ప్రభుత్వం నేతన్నల కోసం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ సర్కారు పాతరేయడంతో చేనేత రంగం మరోసారి పదేళ్ల తర్వాతా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది.

సిరిసిల్ల నేతన్నలను ఆదుకోవాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనేక సార్లు కోరినా, ప్రభుత్వం పట్టించుకోవటం లేదని కేటీఅర్ ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు కష్టాల్లో ఉన్న ఈ కీలక సమయంలో వారిని ఆదుకునే మంచి అవకాశం ఇప్పుడు కేంద్రం చేతుల్లో ఉందన్నారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఇక్కడి నేతన్నల కష్టాలు కొంత మేరకు తీరుతాయని, చేతినిండా పని దొరికి మళ్లీ ఆత్మహత్యలు లేని సిరిసిల్లను చూసే అవకాశం ఉంటుందన్నారు. క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన నైపుణ్యం కలిగిన కార్మికులు, వనరులు ఈ ప్రాంతంలో పుష్కలంగా ఉన్నాయని, నేతన్నలు, చేనేతలను ఆదుకోవటానికి గత పదేళ్లుగా కేంద్రం నుంచి ఎలాంటి సాయం అందకపోవటం దురదృష్టకరం, భాదకరమన్నారు. వనరులు లేని రాష్ట్రాలకు సైతం కేంద్రం అనేకరకాల ప్రాజెక్టులను మళ్లిస్తున్నందున, అన్నీ సానుకూలాంశాలున్న సిరిసిల్లాకు మేలు జరిగే దిశగా బండి సంజయ్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి బడ్జెట్‌కు ముందుకు ఈ అంశంలో కేంద్రానికి విజ్ఞప్తి చేసేవారమన్నారు. ఈ బడ్జెట్ పెట్టే నాటికే ఆర్థిక మంత్రిత్వ శాఖా మంత్రిని కలిసి సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ ప్రాధన్యతను, దాని వల్ల జరిగే లబ్దిని, వారి దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు.

## నీట్-యూజీపై విచారణను ఈ నెల 18 వాయిదా వేసిన సుప్రీం కోర్టు




న్యూఢిల్లీ: నీట్-యూజీ పరీక్షల్లో అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. కేసు విచారణను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కేంద్రం, ఎన్‌టీఏ దాఖలు చేసిన అఫిడవిట్లను సుప్రీంకోర్టు స్వీకరించింది. ఈ కేసులో వాదనలు జరిగే ముందు అఫిడవిట్లను పరిశీలించాల్సి ఉండడంతో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణను గురవారానికి వాయిదా వేసింది. కేంద్రం, ఎన్‌టీఏ దాఖలు చేసిన అఫిడవిట్లపై పిటిషనర్లు స్పందనను దాఖలు చేయాల్సి ఉండగా.. విచారణను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఐఐటీ మద్రాస్ డేటా అనలిటిక్స్ నివేదిక ఆధారంగా అవకతవకలు జరిగినట్లుగా, అసాధారణంగా అభ్యర్థులెవరికీ మార్కులు రాలేదని కేంద్రం అఫిడవిట్‌లో పేర్కొంది. టెలిగ్రామ్ యాప్‌లో నీట్ పేపర్ ఫొటోలను చూపించే వీడియో నకిలీదని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సర్వోన్నత న్యాయసానికి తెలిపింది.

నీట్ యూజీకి సంబంధించిన డేటాపై సమగ్ర సాంకేతిక మూల్యాంకనాన్ని మద్రాస్‌లోని ఐఐటీ నిర్వహించిందని పేర్కొంది. ఇక నీట్ యూజీ కౌన్సెలింగ్‌ను ఈ నెల మూడో వారంలో ప్రారంభిస్తామని కేంద్రం స్పష్టం చేసింది. అయితే, ఎవరైనా మాల్ ప్రాక్టీస్ కారణంగా లబ్ధి పొందారని తేలితే కౌన్సెలింగ్ ప్రక్రియ ఏ దశలోనైనా.. ఆ తర్వాత కూడా సదరు వ్యక్తుల అభ్యర్థిత్వం రద్దు చేయబడుతుందని పేర్కొంది. నీట్ పవిత్రతను కాపాడేందుకు ఇకపై చర్యలు తీసుకుంటామని.. ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చూసుకుంటామని పేర్కొంది. పరీక్షల పవిత్రత, విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపింది. పబ్లిక్ పరీక్షలో పారదర్శకత, విశ్వసనీయతను నిర్ధారించేందుకు ఫిబ్రవరి 12న పార్లమెంట్ 'పబ్లిక్ ఎగ్జామినేషన్ చట్టం-2024'ను రూపొందించిందని, ఇది జూన్ 21 నుంచి అమలులోకి వచ్చిందని వివరించింది.

## త్వరలో రూ.100 కరుణానిధి స్మారక నాణేం



చెన్నై: దివంగత మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి శతజయంతి వేడుకల సందర్భంగా రూ.100 విలువైన స్మారక నాణేలను విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాసింది. కరుణానిధి స్మారక నాణేన్ని ఆయన జయంతి రోజైన జూన్ 3వ తేదీ శతజయంతి ముగింపు వేడుకల సందర్భంగా విడుదల చేయాలని గతంలో నిర్ణయించారు. అయితే కొన్ని కారణాల వల్ల కేంద్ర ప్రభుత్వం ఈ నాణెం ఆ రోజు విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.100 విలవైన కరుణానిధి స్మారక నాణెం విడుదల చేసేందుకు అనుమతిచ్చారని సచివాలయం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

## 2 దేశాల పర్యటన ముగించుకుని ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : రష్యా, ఆస్ట్రియా దేశాల పర్యటన ముగించుకుని ప్రధాని నరేంద్ర మోదీగురువారం ఉదయం న్యూఢిల్లీ చేరుకున్నారు. బుధవారం ఆస్ట్రియా నుంచి బయలుదేరగా, నేడు న్యూఢిల్లీ చేరుకున్న ఆయనకు అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఇరు దేశాల అత్యున్నత నేతలతో మాట్లాడి ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకునే మార్గాలపై చర్చించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కలిసి 22వ భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో మోదీ ఆస్ట్రియా నుంచి బయలుదేరిన తరువాత ప్రధానమంత్రి కార్యాలయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ వీడియోను పోస్ట్ చేసి ప్రధాని నరేంద్ర మోదీ న్యూఢిల్లీకి బయలుదేరారని తెలిపింది.

ప్రధాని మోదీని పుతిన్ మంగళవారం అధికారికంగా 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ అ-పోస్టల్' అవార్డుతో సత్కరించారు. ఇది రష్యా అత్యున్నత గౌరవం. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించడంలో మోదీ చేసిన కృషికి గాను మోదీకి ఈ గౌరవం లభించింది. భారతదేశం, రష్యా తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవడానికి, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నాయి.

**ఆస్ట్రియాలోనూ ఘన స్వాగతం**

రష్యా తర్వాత ప్రధాని మోదీ ఆస్ట్రియాలో పర్యటించారు. అక్కడ కూడా ఆయనకు ఘనస్వాగతం లభించింది. భారతదేశం, ఆస్ట్రియా మధ్య 75 ఏళ్ల సంబంధాల చరిత్రలో, గత 40 సంవత్సరాలలో మొదటిసారిగా ఒక ప్రధానమంత్రి ఆస్ట్రియాను సందర్శించారు. ప్రధాని మోదీ పోస్ట్‌లో, "నా ఆస్ట్రియా పర్యటన చారిత్రాత్మకమైనదని పేర్కొన్నారు. మన దేశాల మధ్య స్నేహంలో కొత్త శక్తి వచ్చింది. వియన్నాలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆ క్రమంలో ఇరు దేశాల్లోని భారతీయ సమాజ సభ్యులను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు.

## మణిపూర్‌ను సందర్శించాలని ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ విజ్ఞప్తి



న్యూఢిల్లీ: ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో గతేడాది మేలో ఘర్షణలు చెలరేగాయి. దాంతో ఆ రాష్ట్రం అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో మణిపూర్‌ను సందర్శించాలని ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు. ఆ రాష్ట్ర ప్రజల వేదన వినాలని ప్రధాని మోదీకి ఈ సందర్భంగా రాహుల్ గాంధీ సూచించారు. అందుకు సంబంధించిన 5 నిమిషాలు నిడివి గల ఓ వీడియోను గురువారం రాహుల్ గాంధీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. మణిపూర్ రాష్ట్రం రెండుగా విభజితమైందన్నారు. మణిపూర్‌లో ఘర్షణలు అనంతరం ఆ రాష్ట్రానికి తాను మూడోసారి వెళ్లానన్నారు.

నాటికి నేటికి ఆ రాష్ట్రంలో పరిస్థితుల్లో ఏటువంటి మార్పు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం రెండుగా విడిపోయిందన్నారు. ఆ రాష్ట్రంలో వేలాది మంది ప్రజలు ఇంకా పునరావాస కేంద్రాల్లోనే మగ్గిపోతున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలో ఇళ్లు కాలిపోతున్నాయి.. అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయి. వేలాది కుటుంబాలు సహాయక శిబిరాల్లో నివసించవలసి వస్తుందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ వ్యక్తిగతంగా ఒకసారి మణిపూర్‌లో పర్యటించి ప్రజల ఆవేదనను వినాలన్నారు. అలాగే రాష్ట్రంలో శాంతి నెలకొంటుందంటూ మణిపూర్ ప్రజలకు భరోసా కల్పించాలని ప్రధాని మోదీకి సూచించారు. మరోవైపు మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలంటూ పార్లమెంట్‌లో మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఒత్తిడి తీసుకు వచ్చాయని గుర్తు చేశారు. అయితే తమ పోరాటాన్ని మోదీ ప్రభుత్వం ఎలా నిర్వీర్యం చేసిందో అంతా చూశారన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాలేదు.. సమీక్షించుకుంటున్నాం

**● కర్ణాటక ఉపముఖ్యమంత్రి డి.కె శివకుమార్**



బెంగళూరు : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను సంపాదించుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలపై ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డి.కె శివకుమార్ గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఎన్నికల ఫలితాల సమీక్షకు సంబంధించి పార్టీ సమావేశం జరగనుంది. ఈ సందర్భంగా డి.కె మీడియాతో మాట్లాడుతూ.. 'ఎన్నికల్లో 14 లేదా 15 సీట్లలో విజయం సాధిస్తామని అంచనా వేశాం. కానీ మేము ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. ఎక్కడెక్కడ పొరపాట్లు జరిగాయో విశ్లేషించుకుని, వాటిని సరిదిద్దుకుని భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ముందుకెళతాము. రాష్ట్రంలో బిజెపి, జెడిఎస్‌లు రాబోయే రోజుల్లో కలిసి పోరాడతాయని నాకు తెలుసు. ఈ రెండు పార్టీలను నిలువరించేందుకు ఏం చేయాలనేదానిపైనే కసరత్తు సాగిస్తున్నాము.' అని ఆయన అన్నారు. కాగా, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 28 స్థానాలకుగాను కర్ణాటకలోని కాంగ్రెస్ 9 స్థానాల్లోనే గెలిచింది. 19 స్థానాల్లో బిజెపి, జెడియు పార్టీలు గెలిచాయి.

# జాతీయ వార్తలు

## టిఎంసి ఎంపికి చంపేస్తామని బెదిరింపు కాల్స్



కోల్‌కతా : తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపి సౌగతా రాయ్ ని చంపేస్తామని బెదిరింపు ఫోన్‌కాల్స్ వచ్చినట్లు పేర్కొన్నారు. ఓ హింసాత్మక ఘటన కేసులో ప్రధాన నిందితుడిగా టిఎంసి పార్టీ సీనియర్ నేత జయంత్‌సింగ్‌పై కేసు నమోదు చేసి.. పోలీసులు అరెస్టు చేశారు. జయంత్‌సింగ్‌ను త్వరగా విడుదల చేయాలని, లేకపోతే తనని చంపేస్తామని ఓ వ్యక్తి తనకు ఫోన్ చేసి బెదిరించినట్లు సౌగతా రాయ్ తెలిపారు. ఆ వ్యక్తి తనని అసభ్య పదజాలతో దుర్భాలాషలాడాడని, గుర్తు తెలియని నెంబర్ నుంచి తనకి ఫోన్ కాల్ వచ్చిందని, తాను ప్రాతినిధ్యం వహించే అరియాదాహకు వెళితే చంపేస్తానని తనని ఆ వ్యక్తి బెదిరించినట్లు సౌగతారాయ్ పేర్కొన్నారు. తనకు కాల్ వచ్చిన ఆ నెంబర్ ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు చేశారనేది ట్రాక్ చేయమని తాను బరాక్‌పూర్ పోలీస్ కమిషనర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు. దీనికి సంబంధించి తాను పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సౌగతా రాయ్ చెప్పారు.

కాగా, పశ్చిమబెంగాల్‌లోని నార్త్ 24 పరగణాస్ జిల్లాలోని కమర్‌హతి – అరియాదాహ్ ప్రాంతంలోని క్లబ్‌లో జరిగిన ఓ హింసాత్మక ఘటనలో ప్రధాన నిందితుడు జయంత్‌సింగ్‌ను జూన్ 30వ తేదీన పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో జయంత్ సింగ్ అనుచరులతోపాటు, ఏడుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

## పాన్‌మసాలా ప్యాకేజీలపై హెచ్చరికను పెంచాల్సిందే




న్యూఢిల్లీ: పాన్‌మసాలా ప్యాకేజీలపై 50 శాతం హెచ్చరిక లేబుల్ అవసరాన్ని ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. పాన్ మసాలాలపై 3 మి.మీ ఉండే ఫాంట్ సైజ్‌ను పెంచాలని ఈ ఏడాది మేలో భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల సంస్థ (ఫసీ) నిబంధనలు జారీ చేసిన సంగతి తెలిసిందే. నియంత్రణ అత్యంత ప్రధానమైన ప్రజా ప్రయోజనాలను కాపాడే చట్టపరమైన ఉద్దేశ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఢిల్లీ హైకోర్టు వాదించింది. ఈ నిబంధనలను సవాలు చేస్తూ రజనీగంధ, తాన్‌సేన్, మస్తాబా వంట ప్రసిద్ధ పాన్ బ్రాండ్‌ల తయారీ దారులు ధర్మపాల్ సత్యపాల్ లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు విచారణ చేపట్టింది. చట్టబద్ధమైన హెచ్చరిక పరిమాణం గణనీయంగా పెరగడానికి శాస్త్రీయ ఆధారం లేదని కంపెనీ పేర్కొంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ఎఫ్ఎస్ఎస్) యాక్ట్ ప్రకారం నియమించిన సైంటిఫిక్ కమిటీ లేదా సైంటిఫిక్ ప్యానెల్ ఎటువంటి అధ్యయనం చేపట్టలేదని వాదించింది.

## శాఖ గ్రంథాలయంలో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



గుంటూరు, పెదకాకాని ( జర్నలిస్ట్ ఫైల్స్ ): పెదకాకాని శాఖ గ్రంథాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం పెదకాకాని శాఖ గ్రంధాలయ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలోగురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ఎల్ఈ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఆనందరావు విచ్చేశారు. అనంతరం గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఇంచార్జి వైఎస్ చాన్సలర్ గా డీఎంఈ నరసింహం



అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) : రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు ప్రొఫెసర్ డీఎస్ విఎల్ నరసింహం ను ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఇంచార్జి వైఎస్ చాన్సలర్ గా నియమిస్తూ వైద్య ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. అత్యంత ప్రతిభావంతుడైన వైద్యుడిగా పేరొందిన ఆయన... ఎన్నో క్లిష్టతరమైన శస్త్రచికిత్సలు చేసి ఎంతో మందికి ప్రాణదానం చేశారు. అంతే కాకుండా వైద్య విద్య బోధనలో కూడా ఉత్తమ అధ్యాపకుడిగా గుర్తింపు పొందారు. ప్రస్తుత్తం వైద్య విద్యా సంచాలకులుగా వ్యవహరిస్తూ... ప్రజలకు మెరుగైన వైద్య సేవలను రాష్ట్ర వ్యాప్తంగా చేరువ చేయడంతో పాటుగా, ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందించేందుకు విశేష కృషి చేస్తున్నారు ప్రొఫెసర్ నరసింహం. రెగ్యులర్ వీసీని ప్రభుత్వం నిరమించేవరకూ ఆ పదవిలో ప్రొఫెసర్ నరసింహం కొనసాగనున్నారు.

## ప్రధానమంత్రి వందన యోజన పథకాన్ని గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలి..



ఆళ్లగడ్డ ( జర్నలిస్ట్ ఫైల్ ) : ప్రధానమంత్రి వందన యోజన పథకంపై గర్భిణీ స్త్రీలకు గురువారం అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు అవగాహన కల్పించారు. ఆళ్లగడ్డ పట్టణంలోని పాలసాగరం రోడ్డులోని 1,5,9,19,21 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో "మిషన్ సంకల్ప్ "వందరోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఈ పథకం యొక్క ప్రయోజనాల గురించి వివరించారు. పీఎం వందన పథకం కింద గర్భవతులు మొదటి ప్రసవం జరిగినప్పుడు 6000 రూపాయలు, రెండవ ప్రసవం జరిగినప్పుడు ఆడపిల్ల పుడితే 6000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని అంగన్వాడి కార్యకర్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చెన్నమ్మ, గుల్జార్ , శాంతమ్మ, సుశీలమ్మ, హుస్సేనమ్మ మాధవి, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి ఆశా వర్కర్లు అనంతమ్మ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రామాంజనేయులను మర్యాదపూర్వకంగా కలిసిన నల్లపాడు నూతన సీఐ




గుంటూరు జిల్లా క్రైం బ్యూరో ( జర్నలిస్ట్ ఫైల్ ) : నగర పరిధిలోని నల్లపాడు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కే. వంశీధర్ నియమిస్తూ గుంటూరు రేంజ్ ఐజీ ఆదేశాలు జారీ చేశారు. వంశీధర్ నల్లపాడు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ... నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వర్తించాలని, శాంతిభద్రతలను పరిరక్షించాలని, అరాచక శక్తుల మీద ఉక్కుపాదం మోపాలని సూచించారు.

## పార్టీ నుంచి తొలగించడం దురదృష్టకరం : మాజీ ఎమ్మెల్యే సిద్ధారెడ్డి



పొలిటికల్ డెస్క్ ( జర్నలిస్ట్ ఫైల్ ) : శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిద్ధారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ మోసం చేసిందంటూ సిద్ధారెడ్డి కంటతడి పెట్టారు. వైసీపీని మోసం చేయలేదని.. ఎలాంటి నోటీస్.. వివరణ తీసుకోకుండా సస్పెండ్ చేయడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నపుడే నన్ను అవమానించారని తెలిపారు. కదిరి నియోజకవర్గంలో చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. అందరితో చర్చించి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని తెలిపారు.

# దేశంలోనే ఏపీ వైద్య ఆరోగ్య శాఖకు మూడో స్థానం

- వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు




అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ లోని వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో ప్రచార పోస్టర్లను గురువారం ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....." ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రాల్లోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. గత కొన్నేళ్లుగా ఏపీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల వల్ల ఫర్టిలిటీ రేట్ 1.5కు వచ్చింది. దీని వల్ల జనాభా పెరుగుదల లేకుండా స్థిరీకరణ సాధ్యమవుతోంది. ఇది శుభ పరిణామం.
అయితే సవాళ్లు కూడా లేకపోలేదు. ప్రధానంగా 18 ఏళ్లలోపు యువతులు పెళ్లి చేసుకుని గర్భాన్ని దాల్చడం, బిడ్డకూ బిడ్డకూ మధ్య గర్భం దాల్చే కాలం తక్కువగా ఉండడంవంటి అంశాలపై మరింత దృష్టిని సారిస్తే మాతృ, శిశు మరణాల శాతాన్ని తగ్గించొచ్చు. 18 ఏళ్ల లోపు వివాహాలు చేసుకునే యువతుల విషయంపైనా , బిడ్డకూ బిడ్డకూ మధ్య గ్యాప్ ఇవ్వడంపైనా పెద్ద ఎత్తున గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలి. స్థానిక సర్పంచ్, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, స్థానిక నాయకుల సహకారం తీసుకోవాలి. తద్వారా మాతృ మరణాల్ని 30 శాతం మేర, శిశు మరణాల్ని 10 శాతం మేర తగ్గించొచ్చు. గర్భిణులు ఇతర సమస్యలకు గురికాకుండా సుఖ ప్రసవాలయ్యేలా ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా మూడు నెలలకోసారి ఇంజక్షన్లు ఇస్తున్నాం. 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధన దిశగా ఏపీ ఉత్తమ ప్రతిభను కనబర్చి దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది.
దీన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు గాను వైద్య ఆరోగ్య శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఏపీలో ఏడాదికి 8 లక్షల దాకా ప్రసవాలు జరుగుతున్నాయి. వీరందరికీ రక్తహీనత పరీక్షలతో పాటు ఇతర పరీక్షలన్నీ నిర్వహిస్తున్నాం. పుట్టిన వెంటనే అలాగే నెలలు నిండకుండా పుట్టిన పిల్లలకూ ప్రత్యేకమైన సేవలందించేందుకు గాను ప్రభుత్వాసుపత్రుల్లో ఎస్ఎన్సియులు, ఎన్ఐసియులు ఏర్పాటు చేశాం. అలాగే హైరిస్క్ గర్భిణులకు హిమోగ్లోబిన్ పరీక్షలతో పాటు ముందస్తు పరీక్షలన్నీ చేపడుతున్నాం. హైరిస్క్ గర్భిణిల చికిత్సకోసం ప్రభుత్వాసుపత్రులకు వచ్చేలా ఉచిత వాహన సౌకర్యాన్ని కల్పించాం. వీరికి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు ఇవ్వడం, బ్లడ్ ట్రాన్స్ఫూజన్ చేయడం వంటి సంరక్షణ చర్యల కారణంగా మాతృ, శిశు మరణాల్ని రాష్ట్రంలో చాలా వరకు నియంత్రించగలిగాం. తల్లీ బిడ్డల శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణపై దంపతులకు అవగాహన కల్పించాలి. ఇందుకోసం అనుసరించాల్సిన పద్ధతులపై గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. సురక్షిత ప్రసవాలు, పుట్టిన పిల్లలు ఆరోగ్యకరంగా ఉండాలన్న లక్ష్యంతో పనిచేయాలి. జాతీయ స్థాయిలో లక్ష జనాభాకు 95 మాతృ మరణాలుంటే ఏపీలో 45 మాతృ మరణాలు సంభవిస్తున్నాయి. ఏపీలో శిశు మరణాల్ని తగ్గించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. దేశంలోనే మాతృ మరణాలు తక్కువగా ఉన్నకేరళను అధిగమించే దిశగా దృష్టి పెట్టాం."
ప్రజారోగ్యకటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్, ఎన్హెచ్ఎం సిఎఓ ఆర్ గణపతిరావు, జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ నిర్మలా గ్లోరీ, జనార్ధన, డాక్టర్ తుళ్లూరి రమేష్, ఎన్సీడీ స్టేట్ కోఆర్డినేటర్ శ్యామల, నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ నోడలాఫీసర్ విజయలక్ష్మి, పీఓ డాక్టర్ ఎల్బియస్ దేవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్టీసీ ఇ.యు 73 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




- తెలుగుదేశం ప్రభుత్వం 2019 లో ఇచ్చిన ఆర్టీసీ ఉద్యోగుల ఉద్యోగ భద్రత పై ఇచ్చిన సర్క్యులర్ ను అమలు చేయాలి..ఇ.యు
- ఆర్టీసి ఇ.యు నాయకులు పలిశెట్టి దామోదరరావు, జి.వి.నరసయ్య

అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) : ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ 1952 లో ఆవిర్భవించి నేటికి 72 సంవత్సరాలు పూర్తిచేసుకొని 73 వ ఆవిర్భావధినోత్సవాలు సందర్భంగా విజయవాడ యూనియన్ రాష్ట్ర కార్యాలయములో రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్రప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి, ఉద్యోగులకు మిఠాయిలు పంపిణీ చేశారు.
అనంతరం విజయవాడ బస్ స్టాండ్ వద్ద గల విజయవాడ డిపో వద్ద డిఫో కమిటి ఆద్వర్యంలో జరిగిన ఆవిర్భావధినోత్సవ వేడుకలలో పాల్గోన్నారు. ఈసందర్భంగా యన్.యం.యు వై.యస్.ఆర్ యూనియన్ల నుండి అధిక సంఖ్యలో ఇ.యు లో సభ్యులు రాష్ట్ర నాయకులు సమక్షంలో చేరారు.
ఈ సందర్భంగా డిపో వద్ద అధిక సంఖ్యలో హాజరైన ఉద్యోగులను ఉద్దేశించి ఇయు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ 1952 జూలై 11 వ తేదీన యూనియన్ ప్రారంభం నుంచి నేటి వరకు ఉద్యోగుల సమస్యల పరిస్కారము కొరకు మరియు సంస్థ బలోపేతం కొరకు అలుపెరగని ప్రయత్నం చేయుచున్నది ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమే అని తెలియజేసారు, ఈ 73 సంవత్సరాలలో ఉద్యోగులకు అనేక సంక్షేమ పథకాలను సాధించామని ముఖ్యముగా 2014 నుండి 2019 సంవత్సరములో అధికారములో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వంలో గుర్తింపు సంఘముగా గెలిచి 2013 పిఆర్సీ 2015 లో 43%,శాతం 2017 పిఆర్సీ 2019 ఫిబ్రవరి లో 25% సాధించి ఆర్టీసీ ఉద్యోగులకు మంచి జీతాలు అందించిన ఘనత ఇ.యు దేనని తెలిపారు.
ఆర్టీసి చరిత్రలో 1959 నుండి ఇప్పటికి 15 సార్లు పిఆర్సీలు జరిగితే 9 సార్లు పిఆర్సీ లు చేసిన ఏకైక యూనియన్ ఎంప్లాయిస్ యూనియన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య మాట్లాడుతూ 2019 లో తెలుగుదేశం ప్రభుత్వములో అధికారంలో ఎంప్లాయిస్ యూనియన్ గుర్తింపులో పోరాడి సాధించుకొన్న ఉద్యోగభద్రత సర్కులర్ నెం: 01/2019 ని గత ప్రభుత్వం ప్రక్కన పెట్టి జిఓః నెం:70 71 తీసుకొనివచ్చి చిన్న చిన్న తప్పిదాలకు కూడా సస్పెండ్ లు రిమోవల్స్ చేస్తున్నారని దీనివలన ఆర్టీసి ఉద్యోగులకు ఉద్యోగబధ్రత కరువైందని కావున మరళా 01/2019 సర్కులర్ ను యధావిధిగా అమలుచేసి ఆర్టీసి ఉద్యోగులను ఉద్యోగభధ్రత కల్పించి ఈ ప్రభుత్వం ఆదుకోవాలని దామోదరరావు,జి.వి.నరసయ్య విజ్ఞప్తి చేసారు. ఈఆవిర్భాధినోత్సవేడుకలు రాష్ట్రవ్యాప్తంగాఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ సమావేశము లో రాష్ట్రకమిటి సభ్యులు రామచందరరావు, యం.శంకరరావు, టి.వి.భవాని,మోహిద్దిన్,నారాయణ,జోనల్ కార్యదర్శి వై.శ్రినివాసరావు,జిల్లా కార్యదర్శి సాగర్ డిఫోకార్యదర్శి రాధాకృష్ణ తోపాటు అధికసంఖ్యలో ఉద్యోగులు పాల్గోన్నారు.

## ఏపీలో 19 మంది ఐఏఎస్‌లు బదిలీ

అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) : ఆంధ్రప్రదేశ్ లో భారీగా ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 19 మంది ఐఏఎస్ లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు ఇద్దరు ఐపీఎస్ అధికారులు కూడా బదిలీ అయ్యారు. విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్ డీజీగా హరీశ్ కుమార్ గుప్తా, హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా కుమార్ విశ్వజిత్ నియమితులయ్యారు.

- జి.అనంతరాము- అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి
- ఆర్.పి. సిసోడియా- స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ కార్యదర్శిగా పోస్టింగ్
- జి.జయలక్ష్మి- సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్‌గా బాధ్యతలు
- కాంతిలాల్ దండే- ఆర్ అండ్ బీ ముఖ్యకార్యదర్శిగా బదిలీ
- సురేశ్ కుమార్- పెట్టుబడులు మౌలిక సదుపాయాల కార్యదర్శి
- సురేశ్ కుమార్- గ్రామవార్డు సచివాలయం పూర్తి అదనపు బాధ్యతలు జీఏడీ కార్యదర్శిగానూ సురేశ్‌కు అదనపు బాధ్యతలు
- సౌరభ్ గౌర్- ఐటీశాఖ, ఆర్టీజీఎస్ కార్యదర్శిగా బాధ్యతలు
- యువరాజ్- పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి
- హర్షవర్ధన్- మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శిగా బాధ్యతలు
- పి.భాస్కర్- వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ కార్యదర్శి
- పి.భాస్కర్- ఈడబ్ల్యూఎస్, జీఏడీ సర్వీసెస్ అదనపు బాధ్యతలు
- కె.కన్నబాబు- సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి
- గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌గానూ బాధ్యతలు
- వినయ్‌చంద్- పర్యాటకశాఖ కార్యదర్శిగా బదిలీ
- వివేక్ యాదవ్- యువజన సర్వీసులు, క్రీడలశాఖ కార్యదర్శి
- సూర్యకుమారి- మహిళా, శిశుసంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ కార్యదర్శిగా బదిలీ
- సి.శ్రీధర్- ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా బాధ్యతలు
- జె.నివాస్- ఆర్థికశాఖ అదనపు కార్యదర్శిగా పోస్టింగ్
- విజయరామరాజు- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా పోస్టింగ్
- హిమాంశు శుక్లా- సమాచార, పౌర సంబంధాలశాఖ డైరెక్టర్
- ఢిల్లీరావు- వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా పోస్టింగ్
- వ్యవసాయశాఖ నుంచి హరికిరణ్‌ను బదిలీ
- గిరిజాశంకర్- ఆర్థికశాఖ నుంచి రిలీవ్.. లను బదిలీ చేస్తూ రాష్ట్ర సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# వివాదాలకు నిలయం నల్ల 'పాడు' పోలీస్ స్టేషన్..!






ఏపీ క్రైం బ్యూరో ( జర్నలిస్ట్ ఫైల్ ) : నల్లపాడు పోలీస్ స్టేషన్.. గత కొన్నేళ్లుగా వివాదాల మయంగా మారింది. ఈ స్టేషన్ పరిధి ఎక్కువ కావడం, మైన్స్ ఎక్కువగా ఉండటంతో ఇక్కడ ఆదాయం కూడా ఎక్కువగానే ఉంటుందనేది బహిరంగ రహస్యం. అందువల్ల ఇక్కడ సీఐగా పోస్టింగ్ కు చాలా డిమాండ్ ఉంటుంది. ఇక్కడ ఎస్‌హెచ్ఓ గా రావాలంటే కనీసం రూ.40 లక్షల వరకు సదరు అధికారి ఖర్చు పెట్టుకోవాల్సి ఉంటుందని అనధికార వర్గాల భోగట్టా. అయితే ఆదాయం మార్గాలు పుష్కలంగా ఉండటంతో ఈ స్టేషన్‌కు అధికారిగా రావడానికి చాలామంది ఆసక్తి చూపుతున్నారని తెలుస్తోంది. ఇదే క్రమంలో ఈ స్టేషన్ చుట్టూ వివాదాలు సైతం చుట్టుముడుతున్నాయి. దీంతో గత నాలుగేళ్లలోనే ఈ స్టేషన్‌లో పనిచేసిన ఇద్దరు సీఐలు సస్పెండ్ కావడం, మరో ఇద్దరు వీఆర్‌కు పంపబడ్డారని తెలుస్తోంది. కాగా, గత వారం రోజులుగా ఈ స్టేషన్ మరో వివాదంలో చిక్కుకున్నట్లు సమాచారం.
వివరాల్లోకి వెళితే.. వారం రోజుల కిందట ఇక్కడ సీఐగా పనిచేస్తున్న నరేష్‌కుమార్, రేంజి ఉన్నతాధికారి ఆదేశాల మేరకు ఒక సివిల్ వివాదంలో చిక్కుకుని బలవంతంగా సెలవుపైన పంపబడ్డారు. ఆయన స్థానంలో ఎస్పీ ఆదేశాల మేరకు అయిష్టంతోనే వెంకన్న చౌదరి ఇన్‌చార్జి సీఐగా బాధ్యతలు స్వీకరించారు. అయితే వెంకన్న వచ్చిన నాలుగు రోజులకే నరేష్ కుమార్ తిరిగి విధులకు హాజరై చార్జి తీసుకున్నారు. వాస్తవానికి ఆయన సెలవు ఇంకా కొన్ని రోజులున్నప్పటికీ ముందుగానే డ్యూటీలో జాయినైపోయారు. దీంతో ఇన్‌చార్జి సీఐగా ఉన్న వెంకన్నచౌదరి అతడికి చార్జి అప్పగించి వెళ్లిపోయారు. అయితే ఈ విషయమై సోషల్ మీడియాలో హల్‌చల్ జరిగింది. సెలవుపై పంపబడిన వ్యక్తి తిరిగి బలవంతంగా విధుల్లో ఎలా చార్జి తీసుకున్నారంటూ విమర్శలు వెల్లువెత్తడంతో ఉన్నతాధికారులు స్పందించి ఆయన ను అదే రోజు రాత్రి వీఆర్‌కు పంపిస్తూ ఆదేశాలు జారీచేశారు. కొత్త సీఐని నియమించేవరకు స్థానిక ఎస్ఐకి చార్జి అప్పగించినట్లు సమాచారం. అయితే అకస్మాతుగా కే.వంశీధర్ నల్లపాడు సీఐగా నియమించబడారు. ఆయన గురువారమే ఈ స్టేషన్ సీఐగా చార్జ్ తీసుకున్నారు.
ఇదిలా ఉండగా, అసలు ఈ స్టేషన్ ఇంత వివాదాస్పదం కావడానికి కారణాలేమిటనే విషయమై విశ్లేషిస్తే.. నల్లపాడు పోలీస్ స్టేషన్‌ను ఒకప్పుడు తాలూకా పోలీస్ స్టేషన్‌గా పిలిచేవారు. తర్వాత కాలంలో నల్లపాడు పోలీస్ స్టేషన్‌గా పేరు మారింది. ఈ స్టేషన్ పరిధిలోకి గుంటూరునగర చుట్టుపక్కల గ్రామాలన్నీ వస్తాయి. స్టేషన్ పరిధి చాలా ఎక్కువగా ఉండటంతో 2020 ప్రారంభంలో గోరంట పీఎస్, నల్లపాడు పీఎస్‌గా విభజించారు. అయితే 8 నెలల వ్యవధిలోనే తిరిగి ఒకే స్టేషన్‌గా కలిపేశారు.
ఈ స్టేషన్ పరిధిలో ని పేరేచర్ల, నల్లపాడు ఏరియాల్లో ఎక్కువ స్టోన్ క్రషర్లు ఉండటం, హైవేని ఆనుకుని మట్టి తవ్వకాలు జరుగుతుండటంతో స్టేషన్‌కు అనధికారికంగా విపరీతమైన ఆదాయం వస్తుందని తెలుస్తోంది. కోస్టల్ రేంజిలో సుమారు 200 పోలీస్ స్టేషన్లుండగా ఆదాయం ఎక్కువగా ఉన్న స్టేషన్లలో నల్లపాడు రెండో స్థానంలో ఉందని తెలుస్తోంది. దీంతో రాజకీయ నాయకులు, ఉన్నతాధికారుల కన్ను ఎక్కువగా ఈ స్టేషన్‌పై ఉంటుందని తెలుస్తోంది. బంగారు గుడ్లు పెట్టే బాతువంటి ఈ స్టేషన్‌లో గతంలో ఎస్‌హెచ్‌వోగా రావాలంటే కనీసం రూ.40 లక్షల వరకు సదరు అధికారి ఖర్చు పెట్టుకోవాల్సి ఉండేదని తెలుస్తోంది. అంతేకాకుండా ఆ అధికారిపై ఏ చిన్న అవినీతి ఆరోపణ వచ్చినా ఉన్నతాధికారులకు మరికొంత సమర్పించుకోవాల్సి వచ్చేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఆ రేటు మరింత పెరిగినట్లు సమాచారం. కాగా, ఆదాయంతో పాటు వివాదాలుకూడా ఎక్కువగా ఉండే ఈ స్టేషన్‌లో పనిచేసేందుకు పోటీ తీవ్రస్థాయిలో ఉంటుందని తెలుస్తోంది. గతంలో ఇక్కడ పనిచేసిన ఇద్దరు అధికారులు సస్పెండ్ కావడం , మరో ఇద్దరు వీఆర్‌కు పంపబడటం చూస్తే ఈ స్టేషన్‌పై ఎన్ని నీలినీడలు కమ్ముకున్నాయో అర్థం చేసుకోవచ్చు. కొన్ని నెలల కిందట ఇక్కడ పనిచేసిన ఒక ఎస్ఐపై ఏసీబీ దాడులు జరగడం సంచలనం సృష్టించింది. కాగా, ఈ స్టేషన్ పరిధిని తగ్గిస్తూ మూడు స్టేషన్లు విభజిస్తే వివాదాలు సద్దుమణగడమే కాకుండా శాంతిభద్రతల పరిరక్షణకు వీలు కలుగుతుందని పరిశీలకులు అంటున్నారు. అంతేకాక అధికారి పోస్టింగ్‌ను అనుభవం, నిజాయితీలను గీటురాయిగా ఇస్తే వివాదరహితంగా మారే అవకాశముంటుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అలాకాక డబ్బులిస్తే పోస్టింగ్ ఇచ్చే సంప్రదాయాన్ని కొనసాగిస్తే పరిస్థితి కూడా ఇలాగే కొనసాగుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

జర్నలిస్ట్ ఫైల్
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా..
సంప్రదించండి - 7661805968
అతితక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరుమార్పు, లీగల్ ప్రకటనలకు...
సంప్రదించండి - 7416812467

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467